Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 23 ] AMARAVATI, TUESDAY, 23rd NOVEMBER, 2021.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd November, 2021.

## L. A. Bill No. 23 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION ACT, 1963.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Act, 2021. Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (hereinafter referred to as the Principal Act), in section 3, in sub-section (2),- Amendment of section 3. Act No.5 of 1963.

(i) in the second proviso, the words "invalid carriages," shall be omitted;

(ii) the fifth proviso shall be omitted.

**3.** In section 3B of the Principal Act,- Amendment of section 3B.

(i) for the words "such amounts as may be notified:" the words "at the rates specified in the Fifth Schedule." shall be substituted;

(ii) the proviso shall be omitted.

**4.** For the Third Schedule to the Principal Act, the following shall be substituted, namely,- Substitution of Third Schedule.

## THE THIRD SCHEDULE

(See Second Proviso to Sub-section(2) of Section-3)

| S.No. | Period/Class of Vehicle | Motor Cycles including Tri-cycles, Motor Scooters and Cycles with or without attachment at the rates specified below on the cost of the vehicles | |
|---|---|---|---|
| | | Whose cost does not exceed Rs. 50,000/- | Whose cost exceeds Rs. 50,000/- |
| (1) | (2) | (3) | (4) |
| 1. | At the time of registration of new vehicles | 9% | 12% |
| 2. | If the vehicle is already registered and its age from the month of registration is: | | |
| | (1) Note more than 2 years | 8% | 11% |
| | (2) More than 2 years but not more than 3 years | 7% | 10% |
| | (3) More than 3 years but not more than 4 years | 6% | 9% |
| | (4) More than 4 years but not more than 5 years | 5% | 8% |
| | (5) More than 5 years but not more than 6 years | 4% | 7% |
| | (6) More than 6 years but not more than 7 years | 3.5% | 6.5% |
| | (7) More than 7 years but not more than 8 years | 3% | 6% |
| | (8) More than 8 years but not more than 9 years | 2.5% | 5.5% |
| | (9) More than 9 years but not more than 10 years | 2% | 5% |
| | (10) More than 10 years but not more than 11 years | 1.5% | 4.5% |
| | (11) More than 11 years | 1% | 4% |

Substitution of fifth Schedule.- 5. For the Fifth Schedule to the Principal Act, the following shall be substituted, namely,-

THE FIFTH SCHEDULE

(See Section 3-B)

| S.No | Class of Vehicle | Amount of Tax |
|---|---|---|
| (1) | (2) | (3) |
| I. | **(a) Transport Vehicles – Goods Carriages including Tractor and Trailers used for commercial purpose (other than 3- wheeled Goods Carriages below 3000 Kgs in Laden weight)** | |
| | (i) if the age of the vehicle from the date of registration is more than 7 years and below 10 years | Half of the Quarterly Tax per annum |
| | (ii) if the age of the vehicle from the date of registration is more than 10 years and below 12 years | Quarterly Tax per annum |
| | (iii) if the age of the vehicle from the date of registration is more than 12 years | Twice the Quarterly Tax per annum |
| | **(b) Transport Vehicles - Passenger Vehicles i.e Stage Carriages, Contract Carriages, Private Service Vehicles, Educational Institution Buses, Maxicabs, Omnibuses above 7 in all** | |
| | (i) if the age of the vehicle from the date of registration is more than 7 years and below 10 years | Rs. 4,000 per annum |
| | (ii) if the age of the vehicle from the date of registration is more than 10 years and below 12 years | Rs. 5,000 per annum |
| | (iii) if the age of the vehicle from the date of registration is more than 12 years | Rs. 6,000 per annum |
| | **(c) All other Transport Vehicles (excluding Autorickshaws)** | |
| | (i) if the age of the vehicle from the date of registration is more than 7 years and below 10 years | Rs. 1,000 per annum |
| | (ii) if the age of the vehicle from the date of registration is more than 10 years and below 12 years | Rs. 2,000 per annum |
| | (iii) if the age of the vehicle from the date of registration is more than 12 years | Rs. 4,000 per annum |
| II | **Non-Transport Vehicles** | |
| | **(a) Motor Cycles** | |
| | (i) if the age of the vehicle from the date of registration is more than 15 years and below 20 years | Rs. 2,000 for 5 years |
| | (ii) if the age of the vehicle from the date of registration is more than 20 years | Rs. 5,000 for 5 years |
| | **(b) Other than Motor Cycles** | |
| | (i) if the age of the vehicle from the date of registration is more than 15 years and below 20 years | Rs. 5,000 for 5 years |
| | (ii) if the age of the vehicle from the date of registration is more than 20 years | Rs. 10,000 for 5 years |

**Note :**

| |
|---|
| 1. There shall not be any levy of Green Tax if the vehicle operated exclusively by LPG, CNG, Battery or Solar Power. |
| 2. There shall not be any levy of Green Tax in respect of Motor Vehicles that are classified as Vintage vehicles. |
| 3. There shall not be any levy of Green Tax in respect of three wheeled contract carriages (passenger autorickshaws) with seating capacity of four, five, six and seven in all; three wheeled Goods Carriages (Light Goods Vehicles) up to GVW of 3000 kgs; Tractors and Tractor- Trailers used for agricultural purpose. |
| 4. The Green Tax shall be payable whenever the owner does any transaction for any vehicle. |

Substitution of Sixth Schedule.

**6.** For the Sixth Schedule to the Principal Act, the following shall be substituted, namely,-

| THE SIXTH SCHEDULE | | | | | |
|---|---|---|---|---|---|
| (See Fourth and Fifth Provisos to Sub-section(2) of Section-3) | | | | | |
| S.No | Period / Class of Vehicle | Three or Four wheeler motor vehicles including Motor Cars, Jeeps coming under non-transport category, omnibuses upto a seating capacity of ten(10) persons in all, and new Motor Cabs and the Motor Cabs of other States that are entering into the rolls of the State by way of change of address or transfer of ownership, the tax is levied at the rates prescribed below on the cost of the vehicle. | | | |
| | | Whose cost below Rs. 5.00 lakhs | Whose cost Rs. 5.00 lakhs or above and below Rs. 10.00 Lakhs | Whose cost Rs. 10.00 lakhs or above and below Rs. 20.00 Lakhs | Whose cost Rs. 20.00 lakhs or above |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | At the time of registration of new vehicles | 13% | 14% | 17% | 18% |
| 2 | If the vehicle is already registered and its age from the month of registration is : | | | | |
| | (1) Not more than 2 years | 12% | 13% | 16% | 17% |
| | (2) More than 2 years but not more than 3 years | 11.5% | 12.5% | 15.5% | 16.5% |
| | (3) More than 3 years but not more than 4 years | 11% | 12% | 15% | 16% |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | (4) More than 4 years but not more than 5 years | 10.5% | 11.5% | 14.5% | 15.5% |
| | (5) More than 5 years but not more than 6 years | 10% | 11% | 14% | 15% |
| | (6) More than 6 years but not more than 7 years | 9.5% | 10.5% | 13.5% | 14.5% |
| | (7) More than 7 years but not more than 8 years | 9% | 10% | 13% | 14% |
| | (8) More than 8 years but not more than 9 years | 8.5% | 9.5% | 12.5% | 13.5% |
| | (9) More than 9 years but not more than10 years | 8% | 9% | 12% | 13% |
| | (10) More than 10 years but not more than 11 years | 7.5% | 8.5% | 11.5% | 12.5% |
| | (11) More than 11 years but not more than 12 years | 7% | 8% | 11% | 12% |
| | (12) More than 12 years | 6.5% | 7.5% | 10.5% | 11.5% |

**7.** Seventh Schedule to the principal Act, shall be omitted. Omission of Seventh Schedule.

## STATEMENT OF OBJECTS AND REASONS

Taxes on Motor Vehicles is one of the significant sources of Revenue for the Government. The Taxes and Fees so collected against Motor Vehicles will help the Government in improving the Road infrastructure, Road Safety and safe and speedy public transport and goods transport. The tax on Motor Vehicles is collected under the provisions of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963. Various Schedules under the Act specify tax to be collected against different categories of vehicles originally registered in our State or entering into our State from other States. As on 31-03-2020 there are 1.31 crores Motor Vehicles in the State of Andhra Pradesh. Out of these, 16.24 lakhs are transport vehicles and 1.15 crores are non-transport vehicles. In the category of non-transport vehicles 1.02 crores are 2 wheelers and 8.38 lakhs are 4 wheelers like Motor cars, Jeeps.

Life Tax is collected on all non-transport vehicles which include 2- wheelers / 3-wheelers /4 wheelers used for personal purpose. Life Tax is also levied on some categories of Transport vehicles like Motor cabs, Taxicab etc. The last revision of Life tax was done in the year 2010.

Keeping in view the growing inflation and also the increasing in need to improve Road infrastructure, Road Safety and anti pollution measures it is proposed to rationalise the rates of Life Tax. It is ensured that the lower or entry level owners of 2-wheelers and 4-wheeler are not adversely effected.

Old and in-use vehicles are found to be more polluting than the new vehicles . Hence an additional tax in the name of Green Tax was introduced in respect of old vehicles(over 7 years in case of transport vehicles and over 15 years in case of non-transport vehicles) to act as disincentive to their continued usage and for the purpose of implementation of various anti pollution measures.

There are 4.17 lakhs transport vehicles over 7 years (excluding Autorickshaws and 3-Wheeled Goods Carriages below 3000 kgs in laden weight) and 20.31 lakhs non-transport vehicles over 15 years as on date in the State. Green Tax is collected only when the owner approaches for any transaction in RTA Office. During the financial year 2019-20, Rs. 4.08 crores was collected against 1.78 lakh transport vehicles and Rs. 0.77 crores was collected against 0.17 lakh non-transport vehicles.

The rates of Green Tax were also rationalised keeping in view the need to discourage older vehicles from plying on the Roads. The last revision of Green tax was done in the year 2006.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 suitably.

This Bill seeks to achieve the above decision.

**PERNI VENKATARAMAIAH (NANI),**
Minister for Transport, Information &
Public Relations.

## FINANCIAL MEMORANDA

**1. The Proposals include:**

i. Provision to enhance rate of lump-sum / life tax on Motor Cycles(2- Wheelers) prescribed in Third Schedule of Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

ii. Provision to make certain Amendments to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 by way of deleting certain words in second proviso to Sub-section (2) Section 3.

iii. Provision to make certain Amendments to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 by way of omitting fifth proviso to sub-section (2) Section 3.

iv. Provision to make certain Amendments to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 by way modifying certain words in Section 3-B.

v. Provision to make certain Amendments to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 by deleting proviso in Section 3-B.

vi. Provision to enhance Green Tax on old and in-use vehicles by substituting Fifth Schedule to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

vii. Provision to enhance lump-sum / life tax on 3/4-Wheelers on the rates prescribed under Sixth Schedule to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

viii. Provision to delete Seventh Schedule to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

2. There will not be any burden on the exchequer of the Government due to the above amendments in Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

3. The total collection of Revenue in the Transport Department during the Financial year 2019-20 is Rs. 3181.78 crores. Out of which the Tax part is Rs. 2487.82 crores. The rationalisation of levy of Life Tax and Green Tax is likely to enhance the revenue of the Department by Rs. 409.58 crores annually.

**PERNI VENKATARAMAIAH (NANI),**
Minister for Transport, Information &
Public Relations.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2),3(i) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**PERNI VENKATARAMAIAH (NANI),**
Minister for Transport, Information &
Public Relations.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PERNI VENKATARAMAIAH (NANI),**
Minister for Transport, Information &
Public Relations.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2021లోని 23వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లో, 3వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (2)లో,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ. 1963లోని 5వ చట్టము

(i) రెండవ వినాయింపులోని "చెల్లని వాహనములు" అను పదములను వదలివేయవలెను;

(ii) ఐదవ వినాయింపును వదలివేయవలెను.

3. ప్రధాన చట్టపు 3బీ పరిచ్ఛేదములో,- 3బీ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) "అధిసూచించబడిన అట్టి మొత్తములు" అను పదములకు బదులుగా "ఐదవ అనుసూచిలో నిర్దిష్టపరచిన రేట్లవద్ద" అను పదములను ఉంచవలెను.

(ii) వినాయింపును వదలి వేయవలెను.

4. ప్రధాన చట్టపు మూడవ అనుసూచికి బదులుగా, ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,- మూడవ అనుసూచిని ఉంచుట.

| | | | |
|---|---|---|---|
| మూడవ అనుసూచి | | | |
| (3వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (2)లోని రెండవ వినాయింపును చూడుము) | | | |
| వరుస సంఖ్య | కాలావధి/వాహన తరగతి | వాహనముల ఖరీదు క్రింద నిర్దిష్ట రేట్లు అతికించి ఉన్న లేదా అతికించనట్టి త్రిచక్ర, మోటారు స్కూటర్లు మరియు సైకిళ్ళతో సహా మోటారు సైకిళ్ళపై | |
| | | ఖరీదు రూ.50,000/-లకు మించనివి | ఖరీదు రూ.50,000/-లకు మించినవి |
| (1) | (2) | (3) | (4) |
| 1. | నూతన వాహన రిజిస్ట్రేషన్ సమయములో | 9 శాతం | 12 శాతం |
| 2. | వాహనం ఇదివరకే రిజిస్టర్ చేయబడినట్లయితే, రిజిస్ట్రేషన్ అయిన మాసం నుండి దాని జీవిత కాలము: | | |
| | (1) 2 సంవత్సరములకు మించనివి | 8 శాతం | 11 శాతం |
| | (2) 2 సంవత్సరములకు మించి, 3 సంవత్సరములకు మించనివి | 7 శాతం | 10 శాతం |
| | (3) 3 సంవత్సరములకు మించి, 4 సంవత్సరములకు మించనివి | 6 శాతం | 9 శాతం |
| | (4) 4 సంవత్సరములకు మించి, 5 సంవత్సరములకు మించనివి | 5 శాతం | 8 శాతం |
| | (5) 5 సంవత్సరములకు మించి, 6 సంవత్సరములకు మించనివి | 4 శాతం | 7 శాతం |
| | (6) 6 సంవత్సరములకు మించి, 7 సంవత్సరములకు మించనివి | 3.5 శాతం | 6.5 శాతం |
| | (7) 7 సంవత్సరములకు మించి, 8 సంవత్సరములకు మించనివి | 3 శాతం | 6 శాతం |
| | (8) 8 సంవత్సరములకు మించి, 9 సంత్సరములకు మించనివి | 2.5 శాతం | 5.5 శాతం |
| | (9) 9 సంవత్సరములకు మించి, 10 సంవత్సరములకు మించనివి | 2 శాతం | 5 శాతం |
| | (10) 10 సంవత్సరములకు మించి, 11 సంవత్సరములకు మించనివి | 1.5 శాతం | 4.5 శాతం |
| | (11) 11 సంవత్సరములకు మించినవి | 1 శాతం | 4 శాతం |

ఐదవ అనుసూచిని ఉంచుట.

5. ప్రధాన చట్టపు ఐదవ అనుసూచికి బదులుగా, ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

| ఐదవ అనుసూచి | | |
|---|---|---|
| (3-బీ పరిచ్ఛేదమును చూడుము) | | |
| వరుస సంఖ్య | వాహన తరగతి | పన్ను మొత్తము |
| (1) | (2) | (3) |
| I | (ఎ) రవాణా వాహనములు - వాణిజ్య ప్రయోజనము కొరకు వినియోగించిన ట్రాక్టర్ మరియు ట్రెయిలర్స్‌తో సహా సరుకుల రవాణా వాహనములు (3000 కిలోల బరువు కంటే తక్కువగా మోయు త్రిచక్ర యేతర సరుకుల రవాణా వాహనములు) | |
| | (i) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవిత కాలం 7 సంవత్సరములకు మించి, 10 సంవత్సరములలోపు ఉన్నపుడు | సంవత్సరానికి త్రైమాసిక పన్నులో సగము |
| | (ii) రిజిస్ట్రేషన్ తేదీనుండి వాహన జీవిత కాలం 10 సంవత్సరములు మించి 12 సంవత్సరములలోపు ఉన్నపుడు | సంవత్సరానికి త్రైమాసిక పన్ను |
| | (iii) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవిత కాలం 12 సంవత్సరముల కంటే ఎక్కువగా ఉన్నపుడు | సంవత్సరానికి త్రైమాసిక పన్నుకు రెండింతలు |
| | (బి) రవాణా వాహనములు - ప్రయాణికుల వాహనములు, అంటే స్టేజ్ క్యారెజెస్, కాంట్రాక్టు క్యారెజెస్, ప్రైవేటు సేవా వాహనములు, విద్యా సంస్థల బస్సులు మ్యాక్సీక్యాబ్స్ మొత్తం సంఖ్య 7 గురు కంటే ఎక్కువగా ఉన్న ఓమ్నీబస్సులు | |
| | (i) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 7 సంవత్సరములకు మించి, 10 సంవత్సరములలోపు ఉన్నపుడు | సంవత్సరానికి రూ. 4,000/-లు |
| | (ii) రిజిస్ట్రేషన్ తేదీనుండి వాహన జీవితకాలం 10 సంవత్సరములకు మించి 12 సంవత్సరములలోపు ఉన్నపుడు | సంవత్సరానికి రూ. 5,000/-లు |
| | (iii) రిజిస్ట్రేషన్ తేదీనుండి వాహన జీవితకాలం 12 సంవత్సరముల కంటే ఎక్కువగా ఉన్నపుడు | సంవత్సరానికి రూ. 6,000/-లు |

| వరుస సంఖ్య | వాహన తరగతి | పన్ను మొత్తము |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | (సి) అన్ని ఇతర రవాణా వాహనములు (ఆటో రిక్షాలు మినహా) | |
| | (i) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 7 సంవత్సరములకు మించి, 10 సంవత్సరములలోపు ఉన్నపుడు | సంవత్సరానికి రూ.1,000/-లు |
| | (ii) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 10 సంవత్సరములకు మించి, 12 సంవత్సరములలోపు ఉన్నపుడు | సంవత్సరానికి రూ.2,000/-లు |
| | (iii) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 12 సంవత్సరముల కంటే ఎక్కువగా ఉన్నపుడు | సంవత్సరానికి రూ.4,000/-లు |
| II | రవాణాయేతర వాహనములు | |
| | (ఎ) మోటారు సైకిళ్ళు | |
| | (i) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 15 సంవత్సరములకు మించి, 20 సంవత్సరములలోపు ఉన్నపుడు | 5 సంవత్సరాలకు రూ.2,000/-లు |
| | (ii) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 20 సంవత్సరముల కంటే ఎక్కువగా ఉన్నపుడు | 5 సంవత్సరాలకు రూ.5,000/-లు |
| | (బి) మోటారు సైకిళ్ళు కానివి | |
| | (i) రిజిస్ట్రేషన్ తేదీనుండి వాహన జీవితకాలం 15 సంవత్సరములకు మించి, 20 సంవత్సరములలోపు ఉన్నపుడు | 5 సంవత్సరాలకు రూ.5,000/-లు |
| | (ii) రిజిస్ట్రేషన్ తేదీ నుండి వాహన జీవితకాలం 20 సంవత్సరముల కంటే ఎక్కువగా ఉన్నపుడు | 5 సంవత్సరాలకు రూ.10,000/-లు |

వివరణ :

| |
|---|
| 1. ఎల్‌పిజి, సిఎన్‌జి, బ్యాటరీ లేదా సౌర విద్యుత్తుతో మాత్రమే నడుపబడుతున్న వాహనానికి ఏ విధమైన గ్రీన్ ట్యాక్స్ విధించరాదు. |
| 2. పాతకాలపు వాహనాలుగా వర్గీకరింపబడిన మోటారు వాహనాలకు సంబంధించి ఏ విధమైన గ్రీన్‌ట్యాక్స్ విధించరాదు. |
| 3. మొత్తం కలిపి నలుగురు, ఐదుగురు, ఆరుగురు మరియు ఏడుగురు కూర్చునే సామర్థ్యముతో త్రిచక్ర కాంట్రాక్ట్ క్యారేజీలు (ప్రయాణికుల ఆటో రిక్షాలు); 3000 కిలోల జివి డబ్ల్యు వరకు మోయగల త్రిచక్ర సరుకు రవాణా వాహనాలు (తేలికపాటి సరుకు రవాణా వాహనాలు); వ్యవసాయ అవసరాల కొరకు వినియోగించే ట్రాక్టర్లు మరియు ట్రాక్టర్ - ట్రెయిలర్లకు సంబంధించి ఏ విధమైన గ్రీన్‌ట్యాక్స్ విధించరాదు. |
| 4. ఏదైనా వాహనము కొరకు, యజమాని ఏదైనా లావాదేవీ జరిపినప్పుడు గ్రీన్‌ట్యాక్స్ చెల్లించవలెను. |

ఆరవ అనుసూచిని ఉంచుట.

6. ప్రధాన చట్టపు ఆరవ అనుసూచికి బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

| ఆరవ అనుసూచి | | | | | |
|---|---|---|---|---|---|
| (3వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (2)లోని నాలుగవ మరియు ఐదవ వినాయింపును చూడుము.) | | | | | |
| వరుస సంఖ్య | కాలావధి/ వాహన తరగతి | రవాణాయేతర కేటగిరీ క్రింద వచ్చే మోటారు కార్లు, జీపులతో సహా మూడు లేదా నాలుగు చక్రాల మోటారు వాహనాలు, మొత్తం కలిపి పది (10) మంది వ్యక్తులు వరకు కూర్చునే సామర్థ్యం ఉన్న ఓమ్‌నిబస్‌లు మరియు కొత్త మోటరు క్యాబ్‌లు మరియు చిరునామా మార్పిడి లేదా యాజమాన్య బదిలీ ద్వారా రాష్ట్రంలో నమోదుకు ప్రవేశిస్తున్న ఇతర రాష్ట్రాల మోటారు క్యాబ్‌ల వాహనధరపై దిగువన విహితపరచబడిన రేట్ల ప్రకారం పన్ను విధింపు | | | |
| | | రూ.5.00 లక్షల కంటే తక్కువ ఖరీదు | రూ.5.00 లక్షలు లేదా ఆపైన మరియు రూ.10.00 లక్షలలోపు ఖరీదు | రూ.10.00 లక్షలు లేదా ఆపైన మరియు రూ.20.00 లక్షలలోపు ఖరీదు | రూ.20.00 లక్షలు లేదా ఆపైన ఖరీదు గల |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 1 | నూతన వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలో | 13 శాతం | 14 శాతం | 17 శాతం | 18 శాతం |
| 2 | వాహనం ఇదివరకే రిజిష్టర్‌చేయబడి నట్లయితే, దాని రిజిస్ట్రేషన్ మాసము నుండి: | | | | |
| | (1) 2 సంవత్సరములకు మించనివి | 12 శాతం | 13 శాతం | 16 శాతం | 17 శాతం |
| | (2) 2 సంవత్సరాలకు మించి, 3 సంవత్సరాలకు మించనివి | 11.5 శాతం | 12.5 శాతం | 15.5 శాతం | 16.5 శాతం |
| | (3) 3 సంవత్సరాలకు మించి, 4 సంవత్సరాలకు మించనివి | 11 శాతం | 12 శాతం | 15 శాతం | 16 శాతం |
| | (4) 4 సంవత్సరాలకు మించి, 5 సంవత్సరాలకు మించనివి | 10.5 శాతం | 11.5 శాతం | 14.5 శాతం | 15.5 శాతం |
| | (5) 5సంవత్సరాలకు మించి, 6 సంవత్సరాలకు మించనివి | 10 శాతం | 11 శాతం | 14 శాతం | 15 శాతం |
| | (6) 6 సంవత్సరాలకు మించి, 7 సంవత్సరాలకు మించనివి | 9.5 శాతం | 10.5 శాతం | 13.5 శాతం | 14.5 శాతం |
| | (7) 7 సంవత్సరాలకు మించి, 8 సంవత్సరాలకు మించనివి | 9 శాతం | 10 శాతం | 13 శాతం | 14 శాతం |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| | (8) 8 సంవత్సరాలకు మించి, 9 సంవత్సరాలకు మించనివి | 8.5 శాతం | 9.5 శాతం | 12.5 శాతం | 13.5 శాతం |
| | (9) 9 సంవత్సరాలకు మించి, 10 సంవత్సరాలకు మించనివి | 8 శాతం | 9 శాతం | 12 శాతం | 13 శాతం |
| | (10) 10 సంవత్సరాలకు మించి, 11 సంవత్సరాలకు మించనివి | 7.5 శాతం | 8.5 శాతం | 11.5 శాతం | 12.5 శాతం |
| | (11) 11 సంవత్సరాలకు మించి, 12 సంవత్సరాలకు మించనివి | 7 శాతం | 8 శాతం | 11 శాతం | 12 శాతం |
| | (12) 12 సంవత్సరాలకు మించినవి | 6.5 శాతం | 7.5 శాతం | 10.5 శాతం | 11.5 శాతం |

ఏడవ అనుసూచిని వదిలివేయుట.

7. ప్రధాన చట్టపు ఏడవ అనుసూచిని వదలివేయవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

మోటారు వాహనాలపై పన్ను ప్రభుత్వ ఆదాయ వనరులలో ప్రధానమైనదిగా ఉన్నది. మోటారు వాహనాలపై ఆ విధంగా వసూలుచేసిన పన్నులు మరియు ఫీజులు, రహదారుల మౌలిక సదుపాయాలను, రహదారుల భద్రతను మరియు సురక్షితమైన, వేగవంతమైన ప్రజారవాణా మరియు సరకుల రవాణాను మెరుగుపరచుటలో ప్రభుత్వానికి సహాయ పడుతుంది. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను చట్టము, 1963లోని నిబంధనల క్రింద మోటారు వాహనముల పన్నును వసూలుచేయడం జరుగుతుంది. మన రాష్ట్రంలో మొదటిగా రిజిష్టరు చేయబడిన లేదా ఇతర రాష్ట్రములనుండి మన రాష్ట్రములోకి ప్రవేశించు వివిధ కేటగిరీల వాహనములపై వసూలు చేయవలసిన పన్నును ఈ చట్టము క్రింద వివిధ షెడ్యూళ్ల నిర్దిష్టపరచడం జరుగుతుంది. 31-3-2020 తేదీనాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.31 కోట్ల మోటారు వాహనాలు ఉన్నాయి. వీటిలో 16.24 లక్షలు రవాణా వాహనాలు కాగా 1.15 కోట్లు రవాణాయేతర వాహనాలు ఉన్నాయి. రవాణాయేతర కేటగిరీలో 1.02 కోట్ల ద్విచక్ర వాహనాలు మరియు 8.38 లక్షల మోటారుకార్లు, జీపుల వంటి 4 చక్రాల వాహనాలు ఉన్నాయి.

రవాణాయేతర వాహనాలన్నింటిపై జీవితకాల పన్నును వసూలు చేయడం జరుగుతున్నది. ఇందులో వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించే ద్విచక్ర వాహనాలు/త్రిచక్ర వాహనాలు/నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. మోటారు క్యాబ్‌లు, ట్యాక్సీ క్యాబ్‌లు మొదలైన కొన్ని కేటగిరీల రవాణా వాహనాలపై కూడా జీవితకాల పన్నును విధించడం జరుగుతుంది. 2010 సంవత్సరములో జీవితకాల పన్నును చివరిగా సవరించడం జరిగింది.

పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని మరియు రహదారుల మౌలిక సదుపాయాలు, రహదారి భద్రత మరియు కాలుష్య నియంత్రణ చర్యలను మెరుగుపరచే అవసరం పెరుగుతున్న దృష్ట్యా జీవితకాల పన్ను రేట్లను హేతుబద్ధం చేయాలని ప్రతిపాదించడం జరిగింది. దీని కారణంగా క్రిందిస్థాయి లేదా ప్రవేశస్థాయి ద్విచక్ర వాహనముల మరియు నాలుగు చక్రముల వాహనముల యజమానులు ప్రతికూల ప్రభావానికి లోనుకాకుండా చూడటం జరిగింది.

క్రొత్త వాహనముల కంటే, పాత మరియు వినియోగములో ఉన్న వాహనములు ఎక్కువ కాలుష్యాన్ని కలిగిస్తున్నట్లుగా కనుగొనడమైనది. అందుచేత, పాత వాహనముల (రవాణా వాహనముల విషయములో 7 సంవత్సరముల పైబడినట్టి మరియు రవాణాయేతర వాహనముల విషయములో 15 సంవత్సరములకు పైబడినట్టి) విషయములో వాటి వినియోగాన్ని కొనసాగిస్తున్నందుకు వారిని నిరుత్సాహపరచే చర్యగా మరియు వివిధ కాలుష్య నిరోధక చర్యలను అమలుపరచునిమిత్తం 'గ్రీన్‌ట్యాక్స్' అనే పేరుతో అదనపు పన్నును ప్రవేశపెట్టడం జరిగింది.

రాష్ట్రంలో ఇప్పటి వరకు 7 సంవత్సరముల పైబడిన 4.17 లక్షల రవాణా వాహనములు (3000 కేజీల రవాణా బరువుకు తక్కువ ఉన్న ఆటోరిక్షాలు మరియు 3 చక్రముల రవాణా వాహనముల మినహా) మరియు 15 సంవత్సరములు పైబడిన 20.31 లక్షల రవాణాయేతర వాహనములు ఉన్నాయి. ఆర్.టి.ఏ కార్యాలయంలో ఏదైనా కార్యవ్యవహారమునకు వచ్చినపుడు మాత్రమే యజమాని నుండి గ్రీన్‌ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతుంది. 2019-20 ఆర్థిక సంవత్సరములో 1.78 లక్షల రవాణా వాహనములపై రూ.4.08 కోట్లను వసూలు చేయడం జరిగింది. మరియు 0.17 లక్షల రవాణాయేతర వాహనములపై రూ.0.77 కోట్లను వసూలుచేయడం జరిగింది.

రహదారులపై రాకపోకల నుండి పాత వాహనములను నిరుత్సాహపరచవలసిన అవసరం ఉన్న దృష్ట్యా గ్రీన్‌ట్యాక్స్ రేట్లను కూడా హేతుబద్ధం చేయడం జరిగింది. 2006 సంవత్సరములో గ్రీన్‌ట్యాక్స్ చివరిసారిగా సవరించడం జరిగింది.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను చట్టము, 1963ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తుంది.

పేర్ని వెంకట్రామయ్య (నాని),
రవాణా మరియు సమాచార
మరియు ప్రజాసంబంధాల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

1. ప్రతిపాదనలలో చేరివున్నవి :

   i. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని మూడవ అనుసూచిలో విహితపరచబడిన మోటారు సైకిల్స్ (ద్విచక్రవాహనాలు)పై ఏక మొత్తము/ జీవితకాలపు పన్ను రేటును పెంచే నిబంధన.

   ii. పరిచ్ఛేదము 3లో, ఉప-పరిచ్ఛేదము (2)లోని రెండో వినాయింపులో కొన్ని పదములను తొలగించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963కి కొన్ని సవరణలు చేయు నిబంధన.

   iii. పరిచ్ఛేదము 3లో, ఉప-పరిచ్ఛేదము (2)లోని ఐదవ వినాయింపును వదలివేయడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963కి కొన్ని సవరణలు చేయు నిబంధన.

   iv. పరిచ్ఛేదము 3-బీలో కొన్ని పదాలను మార్పిడి చేయడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963కి కొన్ని సవరణలు చేయు నిబంధన.

   v. 3-బీ పరిచ్ఛేదములోని వినాయింపును తొలగించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము 1963కి కొన్ని సవరణలు చేయు నిబంధన.

   vi. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లో ఐదవ అనుసూచిని ఉంచడం ద్వారా పాత మరియు వాడుకలో ఉన్న వాహనాలపై గ్రీన్‌ట్యాక్స్‌ను పెంచే నిబంధన.

   vii. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లో ఆరవ అనుసూచి క్రింద విహితపరచబడిన రేట్ల ప్రకారం 3/4 చక్రాల వాహనాలపై ఏకమొత్తం/ జీవితకాలపు పన్నును పెంచే నిబంధన.

   viii. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని ఏడవ అనుసూచిని తొలగించే నిబంధన.

2. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లో పై సవరణలు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాపై ఏ విధమైన భారము ఉండదు.

3. 2019-20 ఆర్థిక సంవత్సర కాలంలో, రవాణా శాఖలో వసూలయిన ఆదాయము మొత్తము రూ.3181.78 కోట్లుగా ఉన్నది. అందులో పన్ను భాగము రూ.2487.82 కోట్లుగా ఉన్నది. జీవితకాలపు పన్ను మరియు గ్రీన్‌ట్యాక్స్ విధింపు హేతుబద్ధీకరణ వలన శాఖ యొక్క ఆదాయము వార్షికంగా రూ.409.58 కోట్ల వరకు పెరగవచ్చును.

పేర్ని వెంకట్రామయ్య (నాని),
రవాణా మరియు సమాచార
మరియు ప్రజాసంబంధాల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2), 3(i) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

పేర్ని వెంకట్రామయ్య (నాని),
రవాణా మరియు సమాచార
మరియు ప్రజాసంబంధాల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పేర్ని వెంకట్రామయ్య (నాని),
రవాణా మరియు సమాచార
మరియు ప్రజాసంబంధాల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.